

ఆయన నిబ్బరం చూస్తుంటే, ఇంకా అక్కడే ఉంటే ఆ మంత్రవేత్త తమను ఏమి చేస్తాడోనని, ఆ గుంపు పారిపోయింది.

వాళ్ళు వెళ్లి పోయాక, జరిగిన దానికి నవ్వుకుంటూ, ఇంటికి వెళ్లిపోయాడు ఆయన.

మంత్రశక్తిని మించిన సమయస్ఫూర్తితో గండం తప్పించుకున్నది. ఎవరో తెలుసా? ఆయనే... దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు.

★★★

# తలవంచని న్యాయమూర్తి

అది భారత దేశాన్ని బ్రిటిష్‌వారు పరిపాలిస్తున్న రోజులు.

అప్పుడు భారత దేశానికి వైస్రాయిగా 'లార్డ్ లిన్‌లిత్ గో' వుండేవారు. ఆయన మాటకు తిరుగుండేదికాదు.

దేశంలో కొన్ని సంస్కరణలని ప్రవేశపెట్టాలని అప్పటి సుప్రీంకోర్టు న్యాయమూర్తిని సంప్రదించారు.



భారతీయుల హక్కులకి భంగం వాటిల్లుతుందేమోననే భయంతో న్యాయమూర్తి
చైత్రాయితో ఏకీభవించలేదు. ఫలితంగా ఆయన తన పదవికి రాజీనామా ఇచ్చారు.

చైత్రాయి న్యాయమూర్తితో "మీరెట్లాగూ రాజీనామా చేశారు కదా! మీ స్థానంలో
వెయ్యడాన్కి మరెవరినైనా సూచించండి" అన్నారు.

వెంటనే ఆ న్యాయమూర్తి - "తప్పకసూచిస్తాను. ఈ పదవిలో వుండడానికి నా సేవకుడు
అన్నివిధాలా తగినవాడు!" అన్నారు.

చైత్రాయి మొహం కోపంతో ఎఱ్ఱబడింది.

"ఏవిటీ ... మీ ఉద్దేశం ?" కోపంగా అడిగారు.

"ఏముంది? మీకు కావలసింది మీరు చెప్పిన దానికల్లా తలూపేవాళ్ళేగా! అన్నిటికీ
తల వూపడంలో నా సేవకుని మించినవాళ్ళు లేరు" - అన్నారు జవాబుగా న్యాయమూర్తి
జంకూ గొంకూ లేకుండా.

అంత నిర్భయంగా మాట్లాడి మన దేశ గౌరవాన్ని పెంపొందించిన న్యాయమూర్తి ఎవరో
కాదు - సర్ శంకరన్ నాయర్.

★★★